క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక


బోయ రాములు


కట్ట మల్లయ్య

రామన్నపేట : ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడిగా వెల్లంకి పాఠశాల ఉపాధ్యాయుడు బోయ రాములు ఎన్నికయ్యారు. మంగళవారం భువనగిరిలో జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కొమ్మాయిగూడెం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు కట్ట మల్లయ్య జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. తమ ఎన్నికకు సహకరించిన సంఘ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ బిల్లులు తగ్గించాలని వినతి


ఏఈకి వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

ఆలేరురూరల్ : విద్యుత్ బిల్లులు తగ్గించాలని కోరుతూ పట్టణ కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ కాలనీ వాసులు మంగళవారం ఆలేరులో విద్యుత్ కార్యాలయం ఏఈ అధికారి వెంకటేష్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ వాసులు మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో కనీస మౌలిక వసతులు కల్పించకపోవడంతో ప్రతి నెల విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు గట్టురాజు, గోరంట్ల రాజు, శ్రీను, రాము, సంతోష్, బాలచారీ, సంతోష్, భరత్, సోను, లక్ష్మణ్ పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఏర్పాటు..

ఆలేరు డబుల్ బెడ్రూమ్ కాలనీవాసులు మంగళవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా గట్టు రాజు, ఉపాధ్యక్షుడిగా ఆలేటి సంతోష్, ప్రధాన కార్యదర్శిగా జింకల భరత్ గౌరవ అధ్యక్షుడిగా గోరంట్ల రాజు, కొత్వాల రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మంత్రి సీతక్కను కలిసిన జనగాం ఉపేందర్‌రెడ్డి


మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు తెలుపుతున్న జనగాం ఉపేందర్ రెడ్డి

ఆలేరురూరల్ :మంత్రి సీతక్కను టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యేలకు సన్మానం

రామన్నపేట : భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దీన్ మంగళవారం హైదరాబాద్‌లో కలిసి సన్మానించారు. వెల్లంకి గ్రామానికి చెందిన ఐఎన్‌టీయూసీ నాయకుడు తాటిపాముల లింగస్వామి నకిరేకల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని కలిసి సన్మానించారు.

ఎమ్మెల్యే మందుల సామేల్‌కు..

మోత్కూరు : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను స్థానిక జర్నలిస్టులు మంగళవారం అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్.ఎన్.చారి, సలహాదారులు కె.నర్సిరెడ్డి, ఎలిమినేటి జహంగీర్, కోశాధికారి దబ్బెటి సోంబాబు గౌడ్, జర్నలిస్టులు చేపూరి అనిల్, సైమన్, రాఖేష్, మాశెట్టి వెంకన్న, శ్రీనివాసాచారి, గుండు ప్రసాద్, గాదెనబోయిన నాగరాజు, కృష్ణ, మహేందర్‌రెడ్డి, దబ్బెటి రమేష్, నర్సింగరావు, శ్రీహరి, ముశం శ్రీను, విష్ణు, సురేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల వేదిక కన్వీనర్ మొలుగు లక్ష్మయ్య, పలువురు ఉద్యమకారులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. అదేవిధంగా పీసీసీ డెలికేట్ మెంబర్ తంగళ్లపల్లి రవి కుమార్, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నందనం ఎంపీటీసీ మట్ట పారిజాత శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం.. కేసు నమోదు

భువనగిరి క్రైం: మండలంలోని బండ సోమారం గ్రామానికి చెందిన చెరుకూరి ప్రసాద్(30) సోమవారం ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైనట్లు భువనగిరి రూరల్ ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు. మంగళవారం ప్రసాద్ సోదరుడు కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ప్రసాద్ నీలి రంగు చొక్కా, నలుపు రంగు ప్యాంట్ ధరించినట్లు తెలిపారు. కాగా ప్రసాద్ తన చావుకు తన నాన్నే కారణమని సోమవారం సెల్ఫీ వీడియో పెట్టడం విధితమే. బంధువులు, పోలీసులు పరిసర ప్రాంతాలలో వెతికినా ఫలితం దక్కలేదు.

రోడ్లు ధ్వంసం.. మరమ్మతులు జాప్యం

- నిధులు మంజూరైనా ప్రారంభం కాని పనులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

రామన్నపేట : మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు కంకర తేలి మోకాళ్లలోతు గోతులేర్పడి అధ్వానంగా తయారయ్యాయి. ఈ రోడ్లపై వాహనదారులు రోజూ ఎక్కడో చోట ప్రమాదాలకు గురవుతూనే ఉన్నారు. అయితే ఆయా గ్రామాలకు వెళ్లే రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయి. కానీ నేటికీ పనులు మాత్రం ప్రారంభం కావడం లేదు. కొన్ని టెండర్ల దశలోనే ఉన్నాయి. దీంతో గుంతలమయంగా మారిన రోడ్లపై ప్రయాణించలేక వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్ల మరమ్మతులు చేయించాలని పలువురు కోరుతున్నారు.

మరమ్మతులకు నిధులు మంజూరైన రోడ్లు..

మండలకేంద్రం నుంచి జనంపల్లి, ఇస్కిళ్ల, కక్కిరేణి గ్రామాల మీదుగా ఎన్నారం వరకు గల ఆర్ అండ్ బీ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. ఈ రోడ్డు మరమ్మతులకు గత ప్రభుత్వ హయాంలో రూ. 3.25కోట్లు మంజూరయ్యాయి. అయితే మరమ్మతు పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో ఇప్పటికీ ఆ పనులు ప్రారంభం కాలేదు. అదే విధంగా రామన్నపేట నుంచి దుబ్బాక, మునిపంపుల, పల్లివాడ, ఎన్నారం, కుంకుడుపాముల గ్రామాల మీదుగా అమ్మనబోలు వరకు గల 21కి.మీ రోడ్డు మరమ్మతులకు రెండు విడతల్లో రూ.4.43కోట్లు మంజూరైన ఇంకా పనులు మాత్రం ప్రారంభం కాలేదు. వెల్లంకి నుంచి సుంకెనపల్లి మీదుగా గుండ్రాంపల్లి జాతీయ రహదారి వరకు గల రోడ్డు గుంతలమయంగా మారి కంకర తేలింది. ఈ రోడ్డు మరమ్మతులకు రూ 1.30కోట్లు మంజూరైనప్పటికీ కాంట్రాక్టర్లు ముందుకు రాక మరమ్మతులకు నోచుకోలేదు.


జనంపల్లి-ఇస్కిళ్ల గ్రామాల మధ్య దెబ్బతిన్న రోడ్డు


కంకరతేలిన వెల్లంకి-సుంకెనపల్లి రోడ్డు


గుంతలమయంగా దుబ్బాక-మునిపంపుల రోడ్డు


అధ్వానంగా ఉన్న వెల్లంకి-గొల్నేపల్లి రోడ్డు

'తొలి మెట్టు'ను పకడ్బందీగా నిర్వహించాలి


ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న లింగారెడ్డి

గుండాల : జిల్లాలో తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి జిల్లా సీఎంఓ పెసరు లింగారెడ్డి అన్నారు. ప్రత్యేక పర్యవేక్షణలో భాగంగా మంగళవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సుద్దాల, గుండాల పాఠశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతిని మదింపు చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. పదవ తరగతిలో వంద శాతం ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఉన్న ఫిజియోథెరపీ కేంద్రాన్ని పరిశీలించి దివ్యాంగులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొలిమెట్టు మండల నోడల్ అధికారి శ్రవణ్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐతరాజు గిరివర్ధన్, వెంకట్‌రెడ్డి, మెర్సిగ్రేసి, యమున పాల్గొన్నారు.

భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు


మాట్లాడుతున్న సేవాలా నాయక్

భువనగిరి : పట్టణంలోని శ్రీ వాణి విద్యాలయంలో మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు భగవద్గీతలోని శ్లోకాల పై కంఠస్థ పోటీలను నిర్వహించారు. ప్రథమ స్థానంలో నిలిచి విద్యార్థికి రూ. 1000 నగదుతో పాటు భగవద్గీతను అందజేశారు. ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన వారితో పాటు ప్రతి విద్యార్థికి భగవద్గీతను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార పరిషత్ ధార్మిక కర్త పోలా శ్రీనివాస్, ఉమేష్ శర్మ, భీస్మాచారి, బాదం ప్రకాష్, సతీష్ కుమార్, సేవాలా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి


సమావేశంలో మాట్లాడుతున్న బసవపున్నయ్య

యాదగిరిగుట్ట: జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని టీడబ్ల్యూజేఎఫ్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రభుత్వాన్ని కోరారు. యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో గత ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందనే నమ్మకం ఉందన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, పూర్తి స్థాయిలో హెల్త్‌కార్డుల జారీ, పెన్షన్ స్కీమ్ అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం, పిల్లి రాంచందర్, బండి విజయ్‌కుమార్, వల్లాల జగన్, కోశాధికారి వెంకటేశ్వర్లు, తన్నీరు శ్రీనివాస్, చంద్రశేఖర్, గుడిగ రఘు, విజయనందరావు, వివేకనందా, దయాసాగర్, రాజాశేఖర్, భిక్షపతి, జిల్లా అధ్యక్షుడు పేరబోయిన నర్సింహ, జలేందర్ పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


వైద్యశిబిరంలో పాల్గొన్న వైద్యులు

బొమ్మలరామారం : ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రెడ్ క్రాస్ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ అన్నారు. మండలంలోని మేడిపల్లి గ్రామంలో మంగళవారం వృద్ధులకు రెడ్ క్రాస్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి క్రాంతి, రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ డైరెక్టర్ పాష, సర్పంచ్ సుర్వీగోవింద్ గౌడ్, ఎంపీటీసీ బోయిన లత నర్సింహ, రెడ్ క్రాస్ బృందం సభ్యులు ఉపేందర్‌రావు, స్పందన, నాగిళ్ల దశరథ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి


విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ఆర్‌బీఎస్‌కే సిబ్బంది

మోటకొండూర్: పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఆర్‌బీఎస్‌కే బృందం సభ్యులు అన్నారు. మంగళవారం మండలంలోని చామాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రాష్ట్రీయ బాలస్వస్తియ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పరసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే వైద్యులు అనుషా, జయంత్‌కుమార్, ప్రమీల, అశోక్, శ్వేత, శాంతకుమారి, నవీన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలు వాయిదా వేయొద్దు


మాట్లాడుతున్న సారంపల్లి మల్లారెడ్డి

భువనగిరిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల బకాయిలను చెల్లించి, జనవరిలో నోటిఫికేషన్ వేసి ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర సీనియర్ నాయకుడు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరిలో సీపీఎం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరిలో ప్రస్తుత సర్పంచుల పదవీకాలం అయిపోతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు వాయిదా వేయకుండా నోటిఫికేషన్ జారీ చేసి పంచాయతీ, ఎంపీటీసీల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత సర్పంచులు తమ సొంత పెట్టుబడి పెట్టి గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషిచేసినా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో 25 మంది సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. 14, 15వ కేంద్ర ఆర్థిక సంఘం నిధులు గ్రామపంచాయతీలకు ఇవ్వకుండా దారి మళ్లించారని ఆరోపించారు. సమావేశంలో మండల కార్యదర్శులు సిర్పంగి స్వామి, దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ, బొడ్డుపల్లి వెంకటేష్, జిల్లాల పెంటయ్య, మద్దెల రాజయ్య, దొడ యాదిరెడ్డి, గంగాదేవి సైదులు, గుంటోజు శ్రీనివాసచారి, పోశెట్టి, దూపటి వెంకటేష్, పోతరాజు జహంగీర్, ర్యాకల శ్రీశైలం, శ్రీనివాస్, వనం ఉపేందర్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు వెంటనే చెల్లించాలి

భువనగిరిటౌన్ : మధ్యాహ్న భోజన వంట కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని.. కోడిగుడ్లు, వంటగ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్, డీఈఓ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్‌లో కోడి గుడ్డు రూ.7 ఉంటే రాష్ట్ర ప్రభుత్వం రూ.5 చెల్లించడంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రాగిజావకు డబ్బులు చెల్లించడం లేదని అన్నారు. గత ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని నీరుగార్చే విధంగా వ్యవహరించడం జరిగిందన్నారు. మధ్యాహ్న భోజన పథక కార్మికులకు నెలకు రూ. 10 వేలు వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, ఉపాధ్యక్షుడు జిన్న కష్ణ, కోశాధికారి సంధ్య పాల్గొన్నారు.

కార్మికులకు బియ్యం పంపిణీ

రామన్నపేట : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని రామన్నపేటకు చెందిన కొండల్‌రావు మంగళవారం ఇటుకబట్టి కార్మికులకు బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి అబ్రహం కుమార్, నిర్మల, సాత్విక్, సాక్షిత్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల రిజర్వేషన్లు మార్చాలి

రామన్నపేట : స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లను రొటేషన్ పద్ధతిలో మార్చాలని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కన్నెబోయిన అయిలయ్య మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

ప్రభుత్వ ఆదేశాలను పాటించాలి

మునుగోడు: విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎలాంటి ఆదేశాలు జారీచేసినా వెంటనే అమలు చేయాలని ఎంఈఓ కె. నర్సింహ సూచించారు. మంగళవారం మునుగోడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి పలు సూచనలు చేశారు. ఏకీకృత సమాచార వ్యవస్థను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ప్రధానంగా విద్యార్థులకు పాఠశాలల్లో కల్పించాల్సిన సౌకర్యాలతోపాటు ఉపాధ్యాయుల వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు ఎండీ రఫీ, మల్లేషం, ఎస్. యాదయ్య, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట రూరల్: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలో నిమ్మగుండ్ల ఎల్లమ్మ గ్రామ దేవత కల్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలని అప్పుడే మనస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, సర్పంచ్ భీమగాని రాములు, మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్, బీర్ల శంకర్, దేవాలయ కమిటీ సభ్యులు శంకర్, అశోక్, రాము, రాజు, కిష్టయ్య, స్వామి, నర్సయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న బీర్ల ఐలయ్య


భువనగిరిటౌన్: ప్రభుత్వ విప్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆలయ నిర్మాణానికి విరాళం

బొమ్మలరామారం : మండలంలోని సోలీపేట్ గ్రామంలో గల ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మంగళవారం రూ. 54 వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూడూరి నవీన్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ చీర్ల రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ మాంధాల రామస్వామి, మాజీ సర్పంచ్ రెడ్యా నాయక్, గోలిపల్లి పోషంరెడ్డి, గూడ సింహ రెడ్డి, దివాకర్ రెడ్డి, అచ్చిరెడ్డి, రవీందర్ రెడ్డి, ఈట బోయిన బాలకృష్ణ పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యకు సన్మానం

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణ కేంద్రానికి వచ్చిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. జెడ్పీ కార్యాలయం ఆవరణలో ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు కూర వెంకటేశం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లాల్‌రాజ్, ఎండీ మజహర్, ఎండీ నజీర్, రవీందర్ రెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలి

ఆలేరురూరల్ : విద్యార్థులు చదువులో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం యాదగిరగుట్ట పట్టణంలో విజన్ వివేకానంద పాఠశాల గురుకుల కోచింగ్ సెంటర్ బ్రోచర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షకు ఉచితంగా కోచింగ్ ఇస్తున్న కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు కుంతావత్ కమలాకర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కె.నరేష్, వీ.ఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ అయ్యప్ప వెంకటేష్ పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించాలి

మోటకొండూర్ : గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించాలని సుశ్రుత గ్రామీణ వైద్యులు మంగళవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నల్లమాస విశ్వనాథం గౌడ్, మోటకొండూర్ మండల ప్రధాన కార్యదర్శి పంతుల భూపాల్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ

తుర్కపల్లి: మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో అయ్యప్పస్వామి మహా పడిపూజను మంగళవారం సర్పంచ్ సొక్కుల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతిపూజ, సుబ్రహ్మణ్యస్వామి పూజ, అష్టోత్తరం, అభిషేకం, మహాపడిపూజ, మంగళహారతి అనంతరం తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతిభారాజేశ్‌నాయక్, చెన్నకిష్టయ్య, సంతోష్‌నాయక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరంలోని అయ్యప్ప ఆలయంలో సోమవారం రాత్రి అయ్యప్ప మహాపడి పూజను కనులపండువగా నిర్వహించారు. కేరళకు చెందిన గురుస్వాముల ఆధ్వర్యంలో గణపతి సుబ్రహ్మణ్యస్వామి పూజలను నిర్వహించారు.



రామన్నపేట : పడిపూజలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు ఎక్స్‌లెన్స్ అవార్డు

భువనగిరి: 2023–24 సంవత్సరానికి గాను పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కి స్కూల్ ఎక్స్‌లెన్స్ అవార్డు లభించింది. ఈ నెల 18న హైదరాబాద్‌లో బ్రెయిన్ ఫీడ్ మ్యాగజైన్ నిర్వహించిన సదస్సులో మోస్ట్ ఇన్‌స్పైరింగ్ స్కూల్స్ ఆఫ్ ఇండియా, మోస్ట్ ఇన్నోవేటివ్ స్కూల్స్ ఆఫ్ ఇండియాగా గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అఖిల తదితరులు పాల్గొన్నారు.

రాచకొండ సీపీకి శుభాకాంక్షలు


పుష్పగుచ్ఛం అందజేస్తున్న కృష్ణ

మోత్కూరు : రాచకొండ పోలీస్ కమిషనర్‌గా నూతనంగా నియామకమైన సుధీర్‌బాబును (ఐపీఎస్) మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకుడు ఎర్రవెల్లి కృష్ణ మంగళవారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రులు, ఎమ్మెల్యే లను కలిసిన నాయకులు


వలిగొండ : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కాంగ్రెస్ నాయకులు

వలిగొండ : రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లను మంగళవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు , సీపీఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ , యాదయ్య, వీర స్వామి, గంగాపురం దైవాధీనం, గుండు దానయ్య, బత్తిని లింగయ్య, కేశిరెడ్డి సీరజా రెడ్డి, సత్యనారాయణ, భిక్షం , రంగారెడ్డి, లచ్చయ్య, యాదయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆటో డ్రైవర్లు

భువనగిరి : భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని మంగళవారం పట్టణంలోని జై భీమ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఆయనను కలిసిన వారిలో కొమ్ము జగదీశ్ బాబు, గూడా నర్సింగరావు, మేడబోయిన బాలస్వామి, ధనకోటి, రాజేష్, మాజీద్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

అడ్డగూడూరు : రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని స్థానిక కాంగ్రెస్ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకుడు ఇటికాల చిరంజీవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంభట్ల పూర్ణచందర్‌రావు, మోత్కూరు మాజీ సర్పంచ్ కొత్తంపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు

మోత్కూరు : మోత్కూరు మండలంలోని పాలడుగు గ్రామ సర్పంచ్ మర్రిపల్లి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు అంతటి నర్సయ్య, మాజీ సర్పంచ్ ముక్కంల వీరయ్య, సీనియర్ నాయకులు నామ్‌దేవ్, ఘోరయ్య, అంతటి భగవంత్, ఉప్పలయ్య, బద్దం సత్తిరెడ్డి, బొంత నర్సింహ్మ, శ్రీకాంత్, మహేష్, వెంకట్, పురుషోత్తం , ఇద్దయ్య, ఉప్పేష్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మంగళవారం బోగారం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు అంతటి రమేష్‌గౌడ్ సెక్రటేరియట్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.


రామన్నపేట : మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అంతటి రమేష్


భువనగిరి : ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డిని సన్మానిస్తున్న ఆటో యూనియన్ నాయకులు


మోత్కూరు : ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పాలడుగు కాంగ్రెస్ నాయకులు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి


అవగాహన కల్పిస్తున్న అలీమొద్దీన్

రామన్నపేట : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాచకొండ షీ టీం సభ్యుడు అలీమొద్దిన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కృష్ణవేణి హైస్కూల్ విద్యార్థులకు సైబర్‌నేరాలు, ఈవ్‌టీజింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జేవీఎస్ఎస్ మణి, షీటీం సభ్యుడు శివలింగం తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

భువనగిరి రూరల్ : మండలంలోని ఆకుతోట బావి తండాకి చెందిన కృష్ణ కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.18 వేల చెక్కును మంగళవారం జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ధనావత్ భీకు నాయక్, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, యాదగిరిగుట్ట జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, మహేష్, శ్రీ రాజు పాల్గొన్నారు.